# PM Kisan New Farmer Registration

## NGO కార్యకర్తలకు సూచనలు :

- రైతులను పీఎంకిసాన్ పథకంలో కొత్తగా రిజిస్ట్రేషన్ చేసే ముందు వారు ఇప్పటికే రిజిస్టర్ కాలేదన్న విషయం ధృవీకరించుకోవాలి.
- పీఎంకిసాన్ పథకంలో కొత్తగా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా వాడే మొబైల్ నెంబర్ తో ఇదివరకు వేరే ఏ రైతు రిజిస్టర్ కాలేదన్న విషయం ధ్రువీకరించుకోవాలి .
- పీఎంకిసాన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ఆధార్ తో ఫోన్ నెంబర్ లింక్ అయ్యి ఉండాలి
- అలాగే ఫారెస్ట్ పట్టా ***(ROFR)*** కలిగిన రైతులు, రెవిన్యూ పట్టా ఉండి డెత్ నామినీ కేటగిరీ లో రైతు భరోసా పొందుతున్న రైతులు, కౌలు రైతులు పీఎంకిసాన్ పథకానికి అర్హులు కాదన్న విషయం గమనించాలి.
- రిజిస్ట్రేషన్ ప్రాసెస్ లో ఎటువంటి అంతరాయం రాకుండా ఉండాలంటే, నెట్వర్క్ బాగా ఉన్న ప్రదేశంలో మాత్రమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రయత్నించండి .
- భూమి ఉండి మరియు అన్ని పత్రాలు ఉన్న రైతులు, రైతు భరోసా లిస్ట్ లోకి రానివారు ఎవరైనా ఉంటే వారికి  పీఎంకిసాన్ పథకంలో కొత్తగా రిజిస్ట్రేషన్ చేయవచ్చు.

## పొందుపరచవలసిన పత్రాలు మరియు మొబైల్ నెంబర్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

1. **New farmer registration మొదలుపెట్టే ముందు NGO కార్యకర్తలు రైతుల నుండి తీసుకొని సిద్ధంగా ఉంచుకోవాల్సిన పత్రాలు(PDF ఫార్మాట్ లో ) :**

I. ఆధార్
II. రెవిన్యూ భూమి పట్టా పాసుబుక్
III. బ్యాంకు పాసుబుక్
IV. రేషన్ కార్డు

(Note:పత్రం పరిమాణం 50 KB కంటే తక్కువగా ఉండాలి)

2. **రిజిస్ట్రేషన్ సమయంలో రైతు యొక్క ఫోను మన వద్ద కచ్చితంగా ఉండాలి(OTP ఎంటర్ చేయడం కొరకు )**


(గమనిక: ముందు తెలిపినట్టు గా మీరు ఎంటర్ చేసే ఫోన్ నెంబర్ తో ఎవరైనా రిజిస్టర్ అయ్యారో లేదో తెలుసుకోవాలి )

## <u>పీఎంకిసాన్ లో రిజిస్టర్  అయ్యారో లేదో నిర్ధారించుకునే  విధానం :</u>

పీఎంకిసాన్ వెబ్సైట్  లో రిజిస్టర్ అయ్యారో లేదో రెండు విధాలుగా తెలుసుకోవచ్చు :


1. ఆధార్ మరియు మొబైల్ నెంబర్ తో  **"Beneficiary status"** ద్వారా చెక్ చేయాలి .
2. ఆధార్ నెంబర్ తో **"Status of Self Registered Farmer/Through CSC"** ద్వారా చెక్ చేయాలి .


### <u>1.ఆదార్ మరియు మొబైల్ నెంబర్ తో  "Beneficiary status" ద్వారా చెక్ చేయడం :</u>




**<u>Step 1</u>**: పైన చూపిచ్చినట్టు google కి వెళ్ళి pmkisan status అని సెర్చ్ చేయగలరు.


**<u>Step 2</u>**: క్రింది ఉన్న "Beneficiary Status -PM Kisan" అనే లింక్ పై క్లిక్ చేయగా "Beneficiary Status" అనే పేజీ ఓపెన్ అవుతుంది.






**Step 3**:


పైన ఉన్న పేజీలో ఆధార్ నెంబర్ ని సెలెక్ట్ చేసి, రైతు యొక్క ఆధార్ ఎంటర్ చేసి “Get Data” అనే బటన్ పై క్లిక్ చేయగా క్రింది చూపిచ్చినట్లు **“Either details are not registered in the portal or rejected due to wrong details.”** అని రావాలి.




**Step4:**


<u>రిజిస్ట్రేషన్ ప్రక్రియ లో భాగంగా వాడే మొబైల్ నెంబర్ తో వేరే రైతు రిజిస్టర్ అయ్యారో లేదో నిర్ధారించుకొనే విధానం</u> :

Step3 లో ఆధార్ తో చెక్ చేసిన మాదిరిగా, రైతు యొక్క మొబైల్ నెంబర్ ఎంటర్ చేసి “Get Data” అనే బటన్ పై క్లిక్ చేయగా క్రింది చూపిచ్చినట్లు “**Either details are not registered in the portal or rejected due to wrong details.**” అని రావాలి.





## <u>2.ఆధార్ నెంబర్ తో “Status of Self Registered Farmer/Through CSC” ద్వారా చెక్ చేయడం:</u>


**Step 1:** క్రింది చూపిచ్చినట్లు google కి వెళ్లి pmkisan.gov.in అని search చేయగలరు.





**Step 2:** ”pmkisan.gov.in” అని సెర్చ్ చేయగా క్రింది చూపించినట్లు పీఎంకిసాన్ హోమ్ పేజీ ఓపెన్ అవ్వుతుంది




**Step 3:** పైన ఉన్న హోమ్ పేజీ లో గల “Farmer Corner” అనే portal లో ““Status of Self Registered Farmer/Through CSC” అనే ఆప్షన్ పై క్లిక్ చేయగా క్రింది చూపించిన విధంగా  పేజీ ఓపెన్ అవుతుంది :




పైన చూపిన పేజీలో ఆధార్ తో చేయగా క్రింది తెలిపినట్లు “Record not found with given details”గా రావాలి





దీనితో రైతు పీఎంకిసాన్ పథకంలో నమోదు కాలేదని తెలుస్తుంది. అంటే దిగువ పేర్కొన్న విధంగా మనం పీఎంకిసాన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించొచ్చు


## New farmer registration చేసుకునే విధానం:

క్రింది తెలిపిన steps ఆధారంగా పీఎంకిసాన్ website హోమ్ పేజీ లోకి వెళ్ళాలి :

**Step 1:** క్రింది చూపిచ్చినట్టు google కి వెళ్లి pmkisan.gov.in అని search చేయగలరు.





**Step 2:** ”pmkisan.gov.in” అని సెర్చ్ చేయగా క్రింది చూపించినట్టు పీఎంకిసాన్ హోమ్ పేజీ ఓపెన్ అవ్వుతుంది





**Step 3:** పైన ఉన్న హోమ్ పేజీ లో గల “Farmer Corner” అనే portal లో “New Farmer Registration” అనే ఆప్షన్ పై క్లిక్ చేయగా క్రింది చూపించిన విధంగా “New Farmer Registration Form “ అనే పేజీ ఓపెన్ అవుతుంది :

## New Farmer Registration Form:




## Step 4: New Farmer Registration Form ని నింపే విధానం :

పైన చూపించిన “**New Farmer Registration Form** “ లో రైతు యొక్క ఆధార్ ,ఫోన్ నెంబర్ మరియు image code ఎంటర్ చేసిన తరువాత “Send otp” అనే బటన్ పై click చేయగా ,ముందుగా ఇచ్చిన రైతు ఫోన్ నెంబర్ కి OTP వస్తుంది మరియు క్రింది తెలిపినట్లు OTP ఎంటర్ చేయమని అడుగుతుంది.




గమనిక :ఇక్కడ వాడే మొబైల్ నెంబర్ తో వేరే రైతు ఇప్పటికే సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఉంటే క్రింది తెలిపినట్లు **“This Mobile Nubmer is already registered !!”** అని వస్తుంది . ఫోన్ నెంబర్ మార్చి ప్రయత్నించగలరు .





## Step5:OTP ద్వారా ధృవీకరణ :

ఈ పేజీలో, మనం **OTP**ని ఈ క్రింది విధంగా రెండుసార్లు నమోదు చేయాలి:


- **picture1** లో చూపిన విధంగా నమోదు చేసిన మొబైల్ నంబర్‌కు మొదటి **OTP** పంపబడుతుంది .
- **picture2**లో చూపిన విధంగా ఆధార్ లింక్ చేయబడిన ఫోన్ నంబర్‌కు రెండవ **OTP** పంపబడుతుంది.

**Picture1:**




పైన చూపిన పేజీ లో రైతు ఫోన్ నెంబర్ కి వచ్చిన OTP మరియు అక్కడున్న ని image code ఎంటర్ చేసి Submit బటన్ పై క్లిక్ చేయగా క్రింది విధంగా పేజీ ఓపెన్ అవుతుంది

picture2:



New Farmer Registration Form

Select Language English

Rural Farmer Registration Urban Farmer Registration

Aadhaar No. 824398236646

Mobile Number 6303327820

Select State ANDHRA PRADESH

Enter OTP 7672

Resent OTP

Image Text NPT1CF

hgicqJ

OTP has been sent to your aadhar registred mobile number.

Enter Aadhar Registered Mobile OTP

OTP

Verify Aadhar OTP

Resent OTP


* Enter Your Aadhaar Number.


* Your Aadhaar will be authenticated witl procced only if your aadhar is authenticate

* Enter Your Personal Details

Designed, developed and hosted by National Informatics Centre

ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ కి పంపిన **OTP** ని **enter** చేసి “verify Aadhar OTP” అనే **blue button** పై క్లిక్ చేయగా క్రింది విధంగా పేజీ ఓపెన్ అవుతుంది




**Step 6:** **రైతు వివరాలు నింపడం మరియు Aadhaar Authentication చేయడం :**

పైన ఉన్న పేజీ లో ఈ క్రింది తెలిపినట్టు రైతు యొక్క వివరాలు నమోదు చేయాలి

1. జిల్లా, మండలం మరియు గ్రామం
2. రైతు పేరు (ఆధార్ ప్రకారం)
3. బ్యాంక్ వివరాలు
4. చిరునామా(కనీసం 15 అక్షరాలు పొడవు ఉండాలి)
5. ల్యాండ్ రిజిస్ట్రేషన్ నెంబర్ అనగా భూమి యొక్క ఖాతా నెంబర్ (ఆయా రాష్ట్రాల పధతులు బట్టి మారవచ్చు )
6. రేషన్ కార్డు నెంబర్
7. పుట్టిన తేది

**గమనిక :** రైతు పేరు నమోదు చేసినప్పుడు, ఆధార్ లో ఉన్న ఇంగ్లీష్ పేరుని అచ్చు తప్పు లేకుండా నమోదు చేయాలి .

రైతు యొక్క వివరాలు నమోదు చేసిన తరువాత "Submit for Aadhaar authentication" అనే బటన్ పై click చేసి "Aadhaar Authentication" ప్రక్రియ పూర్తి చేయాలి.

## PDF ఫార్మాట్ లో డాక్యుమెంట్ లు అప్‌లోడ్ చేయడం:


Aadhaar Authentication పూర్తి అయిన తరువాత .భూమి వివరాలు నమోదు చేయవలిసి ఉంది .ఇందులో భాగంగా భూమి యొక్క ఖాతా నెంబర్ ,సర్వే నెంబర్ మరియు విస్తీర్ణం ఎంటర్ చేయాలి.

ఒకే ఖాతా లో వేరువేరు సర్వే నెంబర్ లు ఉన్న యెడల క్రింది తెలిపినట్టు "ADD" అనే బటన్ పై క్లిక్ చేసి వాటి వివరాలు నమోదు చేయగలరు.


**గమనిక:** క్రింది చూపిన పేజీలో

1. "Survey/Khata No" ఉన్న చోట భూమి యొక్క "ఖాతా నెంబర్"
2. "Dag/Khasra No" ఉన్న చోట భూమి యొక్క "సర్వే నెంబర్ " మరియు
3. "Area(In Ha)" ఉన్న చోట భూమి యొక్క "విస్తీరణ (ఎకరాల్లో ఉన్న విస్తీరణాన్ని హెక్టార్ లో మార్చి )" రాయవలెను.

Feb నెల 2022 వరకు ఈ క్రింది విధంగా భూమి వివరాలు నమోదు చేయవలసి ఉండేది.





కానీ March నెల 2022 నుండి క్రింది తెలిపిన విధంగా భూమికి సంబంధించిన మరి కొన్ని వివరాలు నమోదు చేయవలసి ఉంది .






పైన ఉన్న పేజీలో “ADD” button పై క్లిక్ చేయగా క్రింది పేజీ display అవుతుంది


**Note:** క్రింది చూపిన పేజీలో

1. Land Transfer Status ఉన్న చోట భూమి బదిలీ సమయం ఎంచుకోవాలి
2. Land Transfer Details ఉన్న చోట  భూమి ఎలా సంక్రమించింది అన్న విషయం తెలపాలి.
3. Land Date Vesting(dd/mm/yyyy ) ఉన్న చోట మ్యుటేషన్ తేదీ ని రాయవలెను










భూమి బదిలీ వివరాలను నమోదు చేసిన తర్వాత,  క్రింద చూపిన విధంగా PDF పత్రాలను అప్‌లోడ్ చేయాలి.





ముందుగా చెప్పినట్టుగా **అప్‌లోడ్ చేసుకొని** ఉన్న PDF **ఫార్మాట్** లో ఉన్న

- ఆధార్
- రెవిన్యూ భూమి పట్టా పాసుబుక్
- బ్యాంకు పాసుబుక్ లు పైన చూపిన చోట **అప్‌లోడ్** చేయాలి.


**Successful registration:** సమ్మతి ఇచ్చి మరియు Save అనే బటన్ పై క్లిక్ చేసిన తర్వాత క్రింది విధంగా రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యిందని మెసేజ్ వస్తుంది .



## Status of self registration:




పైన ఉన్న పేజీలో "Farmer Corner" అనే portal లో "status of self registered/CSC Farmer" అనే ఆప్షన్ సెలెక్ట్ చేసుకొని క్రింది విధంగా status తెలుసుకోవచ్చు



**Status of Self Registered Farmer/Through CSC**

Aadhaar No.: 412474792679 | Image Text: tTqa12 | B1M592 | Search

**Farmer Application Status**

| | | | |
|---|---|---|---|
| Farmer Name | VANTHALA SINGANNA | Father Name | VANTHALA RAMANNA |
| Aadhaar No.: | XXXXXXXX2679 | Mobile No.: | XXXXXXXX0289 |
| Account No.: | XXXXXXXX0728 | IFSC Code: | XXXXXXXX0001 |
| State | ANDHRA PRADESH | District | VISAKHAPATANAM |
| Registration Date | 04-10-2021 | Reason for Rejection | |
| Status | Pending for approval at State/District level | | |

**Farmer Application status:"Pending for approval at State/District level" :**

మనం ఎంటర్ చేసిన రైతు వివరాలు మరియు అప్‌లోడ్ చేసిన PDF డాక్యుమెంట్ లు సరిగ్గా ఉన్నాయా లేదా అని రాష్ట్రం/జిల్లా స్థాయిలో ధ్రువీకరణ చేసినంతవరకు "Farmer Application Status" పైన చూపిన విధంగా ఉంటుంది .

**Documented on**: 21/03/22
**Contact person**: B.D.S.Kishore,LibTech India.
**Contact number**: 6303327820(call),9701264626( whatsapp)